విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

# భూ పోరాట యోధుడు కామ్రేడ్ సీఆర్

విశాలాంధ్ర-చల్లపల్లి: దున్నేవాడికే భూమి దక్కాలన్న నినాదంతో ఉద్యమాన్ని ప్రారంభించి అనేక మంది పేద ప్రజలకు భూమి పంపిణీ చేసిన భూ పోరాట యోధుడు కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు అని పలువురు వక్తలు కొనియాడారు. భారత కమ్యూనిస్టు పార్టీ అగ్ర నాయకులు, కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు 109వ జయంతి స్థానిక సీఆర్ వికాస కేంద్రంలో మంగళ వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ధనిక, సంపన్న వర్గం లో పుట్టిన చంద్ర రాజేశ్వరరావు నిత్యం పేదల పక్షాన పోరాటాలు చేసే వారిని, దున్నేవాడికే భూమి దక్కాలన్న నినాదంతో అనేక మంది పేద ప్రజలకు భూములు పంచిన ఘనత చంద్ర రాజేశ్వరరావు దేనన్నారు. దివి ఏరియా ప్రాంతంలో జమిందారీ కి వ్యతిరేకంగా జరిగిన పోరాటాలలో కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు పేదల పక్షాన నిలబడి పోరాటం చేశారని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతమైన మంగళాపురం లో జన్మించిన చంద్ర రాజేశ్వరరావు కమ్యూనిస్టు పార్టీలో జాతీయ స్థాయి నాయకుడిగా ఎదిగి పార్టీ నిర్మాణ బాధ్యతలు చేపట్టి అనేక సంస్కరణలు తీసుకు వచ్చారని గుర్తు చేసుకున్నారు. దివి ఏరియా ఖ్యాతిని ప్రపంచం నలుమూలలా గుర్తింపు తీసుకు వచ్చారని పేర్కొన్నారు. నేటితరం కమ్యూనిస్టు పార్టీ నాయకులు చంద్ర రాజేశ్వరరావు ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. తొలుత పార్టీ నాయకులు చంద్ర రాజేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించారు. ఈ కార్యక్ర మంలో సిఆర్ ట్రస్ట్ కార్యదర్శి మేక నరసింహారావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అద్దాడ ప్రసాద్ బాబు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి గుత్తికొండ రామారావు, జిల్లా ఉపాధ్యక్షులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మల్లుపెద్ది రత్న కుమారి, పార్టీ సీనియర్ నాయకులు మాలెంపాటి కాంచనరావు, అత్తలూరి గోపాలకృష్ణ, కొల్లూరు శ్రీధర్, అట్లూరి వెంకటేశ్వర రావు, కొర్రపాటి ముఖర్జీ, పరుచూరి వెంకన్న బాబు, బండి రామకృష్ణ, మాలెంపాటి కోటేశ్వరరావు, నాగమల్లి, సిద్ధ బత్తుల వాసు, తదితరులు పాల్గొన్నారు. తొలుత ప్రజానాట్య మండలి వక్కలగడ్డ మల్లుపెద్ది రాజా, శేషులు ఆలపించిన విప్లవ గేయాలు ఆకట్టుకున్నాయి.

**గన్నవరంలో....**

భారత దేశంలో భూపోరాటాలు చేసి అణగారిన వర్గాలకు పంచి పెట్టిన యోధుడు కామ్రేడ్ చంద్రరాజేశ్వరరావు అని సీపీఐ గన్నవరం కార్యవర్గ సభ్యులు, ఎస్టీయూ రాష్ట్ర మాజీ అధ్యక్షులు పెద్దు వెంకటరత్నం అన్నారు. మంగళవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో చంద్ర రాజేశ్వరరావు 109వ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణాజిల్లాలో రైతు కుటుంబంలో జన్మించి సుదీర్ఘకాలం భారత కమ్యూనిస్టు పార్టీకి కార్యదర్శిగా పనిచేసి కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి కృషి చేశారన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో పోరాటాలు చేసిన కమ్యూనిస్ట్‌పార్టీ అన్నారు. నేటి పాలకులు స్వాతంత్రం సాధించామని చెప్పటం హేయంగా ఉందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయని అన్నారు. లౌకిక ప్రజాస్వామ్యవాదులు కలిసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను గద్దెదించాలని అన్నారు. తొలుత చంద్ర రాజేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ గన్నవరం కార్యవర్గ సభ్యులు కాట్రగడ్డ రామచంద్ర జోషి, కట్టవరపు విజయరావు, సభ్యులు కటవరపు మోహనరావు, విక్టర్, కిరణ్, రమేష్, వెంకటేశ్వరరావు, బాబు, రాఘవయ్య, సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలన

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ మల్లాయపాలెం లోని టిడ్కో గృహాల ప్రాంగణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో మంగళవారం రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, రాష్ట్ర పురపాలక పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి శ్రీలక్ష్మి, ఎమ్మెల్సీ, ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త తలసీల రఘురాం, రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ కమిషనర్ కోటేశ్వరరావు, కలెక్టర్ పి రాజాబాబు, ఎస్పి పి.జాషువా, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు పేర్ని వెంకటరామయ్య, కొడాలి శ్రీవెంకటేశ్వరరావులు ఏర్పాట్లు పరిశీలించారు. ఈ పర్యటనలో మంత్రుల వెంట టిడ్కో సిఈ కృష్ణారెడ్డి, ఆర్డీవో పద్మావతి, పీవో చిన్నోడు, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా ఐక్యతతో పనిచేద్దాం

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా కలసి కట్టుగా పనిచేద్దామని బిసి సంఘం రాష్ట్ర ప్రధాన కర్యదర్శి రావులకొల్లు వెంకటనాగమల్లేశ్వరరావు, నియోజవర్గ అధ్యక్షులు దారం నరసింహరావులు పిలుపు నిచ్చారు. సోమవారం రాత్రి స్థానిక అంజనేయ పంక్షన్ హాలులో బిసి సంఘ నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రావుకొల్లు, దారంలు మాట్లాడుతూ ఇటీవల జరిగిన జ్యోతిరావు, సావిత్రిబాయి పూలేల విగ్రహా అవిష్కరణ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. బీసీలు రాజ్యాధికారం సాధించేందుకు ఐక్యతతో ఉండలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు కె.యశోదాయామినిదేవి, ఉపాధ్యక్షులు డి.వెంకటేశ్వరరావు, బి.వెంకటేశ్వరరావు, వై. గొవర్ధనరావు, అగస్తి అరివిష్ణు, బి.సోమశేఖర్, ఎం.పద్మ, రాధకృష్ణ, ఎం.వెంకటలక్ష్మీ, ఉద్యోగ సంఘ నాయకలు తదితరులు పాల్గొన్నారు.

### విద్యుత్ స్తంభాన్ని తొలగించాలి

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం భట్ల పెనుమర్రు గ్రామంలో యాదవ బజార్ వద్ద గల గంగానమ్మ గుడి సమీపంలోని ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభంతో ప్రజలు తీవ్ర భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారని పామర్రు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త వర్ల కుమార్ రాజా ఆవేదన వ్యక్తం ఆ స్తంభాన్నితొలగించి దాని స్థానంలో కొత్త స్తంభం ఏర్పాటుకు స్పందన కార్యక్రమంలో అర్జీ దాఖలు చేసినా ఏ విధమైన స్పందన లేదని, అలాగే జగనన్నకి చెబుదాం లో ఫిర్యాదు చేసినా ఉలుకు పలుకు లేదని వ్యాఖ్యానించారు. ఆయన మంగళవారం ప్రమాదభరితంగా ఉన్న ఆ విద్యుత్ స్తంభాన్ని పరిశీలించి, విలేకరులకు దీనికి సంబంధించిన వివరాలను ప్రకటించారు.

### 'క్రమబద్ధీకరణ'పై కాంట్రాక్టు ఉద్యోగుల హర్షం.

విశాలాంధ్ర-కూచిపూడి : 2014 సంవత్సరానికి ఐదు సంవత్సరాలు సర్వీసుఉన్న కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసు క్రమబద్ధీకరణ చేస్తానని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన ప్రకటన పట్ల మొవ్వ మండల పారామెడికల్ సిబ్బంది మంగళవారం హర్షం ప్రకటించారు. మాట తప్పని మడమ తిప్పని ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. పారామెడికల్సిబ్బంది కే రామాంజనేయులు, వి నాగరాజు, ఎం శ్యామ్ కుమార్, వి సూర్య ప్రకాశరావు, ఏపీ ఎన్జీవో యూనిట్ వైస్ ప్రెసిడెంట్ బి విజయ్ కుమార్, సంయుక్త కార్యదర్శి జి సమిత హర్షం ప్రకటించారు.

### మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర-కోడూరు: కోడూరు మెయిన్ రోడ్డులో ఈ మధ్యాహ్నం వాసవి క్లబ్ దివిసీమ కోడూరు మరియు మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వాసవి క్లబ్ దివిసీమ కోడూరు వ్యవస్థాపక అధ్యక్షులు, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కో ఆర్డినుటర్ హరినాద్ బాబు ప్రారంభించారు.

### విత్తనాలు అధిక ధరలకు అమ్మితే చర్యలు

విశాలాంధ్ర-తిరువూరు: ఖరీఫ్‌లో రైతులకు అవసరమైన విత్తనాలను నిర్ణీత ధరలకు మాత్రమే విక్రయించాలని తిరువూరు సహాయ వ్యవసాయ సంచాలకులు జీ కెన్నడి విత్తన డీలర్లను ఆదేశించారు. స్థానిక మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో మంగళవారం విత్తన డీలర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గరిష్ట ధరను మించి విత్తనాలను విక్రయించరాదని, రైతులకు విత్తనాల కొనుగోలుకు సంబంధించి రసీదు తప్పనిసరిగా ఇవ్వాలని, నాణ్యత కలిగిన విత్తనాలను మాత్రమే అమ్మాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో లైసెన్సు లేకుండా విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మండల వ్యవసాయ అధికారిణి పీ పద్మ, డీలర్లు పాల్గొన్నారు.

### గ్రామాలకు ఆధునిక వైద్యం : డాక్టర్ రమేష్

విశాలాంధ్ర-తిరువూరు: రాష్ట్రంలో మారుమూల ఉన్న తిరువూరు ప్రాంత ప్రజలకు ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి తీసు కొస్తున్నామని విజయవాడ రమేష్ హాస్పటల్స్ అధినేత డాక్టర్ పోతినేని రమేష్ బాబు తెలిపారు. మంగళవారం స్థానిక అమరావతి ఆసుపత్రి లో కార్డియాలజీ విభాగాన్ని ప్రారంభించిన సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ గుండెపోటుకు గురైన వారికి అత్యవసర వైద్యం అందించడానికి తిరువూరు ప్రాంతంలో సరైన ఆసుపత్రి లేనందున విజయవాడ వెళ్ళవలసి వస్తుందని, ఇకపై అమరావతి ఆసుపత్రిలో ఆధునిక వైద్య పరికరాలతో వైద్య చికిత్స అందిస్తామన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల రోగులకు అతి తక్కువ ఖర్చుతో గుండె జబ్బులకు క్యాథ్ ల్యాబ్, సీటీ స్కాన్, మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లు, టెలి ఐసియు, సెంట్రల్ మానిటరింగ్ సిస్టం, ఇంటెన్సివ్ కేర్ యూనిట్ తో వైద్య సేవలు అందుబాటులోకి తెస్తామన్నారు. అమరావతి ఆసుపత్రి అధినేత కోనేరు కృష్ణన్, వైద్యులు పాల్గొన్నారు.

### యువకుడి అనుమానాస్పద మృతి

విశాలాంధ్ర-చల్లపల్లి: చల్లపల్లి మండలం లక్ష్మీపురం దళితవాడలో యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. మెడ కింద బలంగా బ్లేడుతో కోసి ఉన్న కారణంగా యువకుడు మృతిచెందినట్లు భావిస్తుండగా హత్యా, ఆత్మహత్యా అన్న మీమాంస నెలకొంది. తెల్లవారితే యువకుడి పుట్టినరోజు కాగా, చనిపోయి మృతదేహమై ఉంటడంతో పలు అనుమానాలకు తావిస్తోంది. వివరాల ప్రకారం చల్లపల్లి మండలం లక్ష్మీపురం దళితవాడకు చెందిన చిగురుపల్లి వాసు చిన్న కుమారుడు వినయ్ (23) మంగళవారం ఉదయం పుచ్చగడ్డ రోడ్డులో శవమై కనిపించాడు. స్థానికుల సమాచారంతో కుటుంబ సభ్యులు వెళ్లిచూడగా, మెడకింద భాగంలో లోతుగా కోసి ఉండి రక్తపుమరకలతో శవమై పడిఉన్నాడు. మృతదేహాన్ని తొలుత ఇంటికి తీసుకురాగా, సమాచారం అందుకున్న పోలీసులు దళితవాడకు వచ్చి మృతదేహాన్ని, సంఘటనా ప్రదేశాన్ని పరిశీలించారు. అవనిగడ్డ డీఎస్పీ మురళీధర్, చల్లపల్లి సీఐ బి.భీమేశ్వర రవికుమార్, ఎస్ఐ చినబాబులు మృతదేహాన్ని పరిశీలించి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. మృతుని తండ్రి వాసు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు. నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వీఆర్వో బెల్లంకొండ గోపీకృష్ణ శవపంచనామా నిర్వహించగా, మృతదేహానికి అవనిగడ్డ ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్థం నిర్వహించారు. బీటెక్ చదివిన వినయ్ ఉద్యోగ అన్వేషణలో ఉండి విజయవాడ, రాజమండ్రిలలో బ్యాంకు ఉద్యోగాల కోసం కోచింగ్ తీసుకుని ఇటీవలే స్వగ్రామం వచ్చాడు. గతకొంత కాలం నుంచీ ట్రైల్స్ పనికి వెళుతున్నాడని చెబుతున్నారు. మంగళవారం వినయ్ పుట్టినరోజు కాగా, ప్రతి రోజూ మాదిరిగా ఇంటివద్ద భోజనం చేసి సమీపంలోని అమ్మమ్మ ఇంటికి పడుకునేందుకు వెళ్లాడు. బయటకు వెళ్లివస్తానని చెప్పి తిరిగిరాలేదు, స్నేహితులు కేక్ కట్చేద్దామని చెప్పినా వద్దని వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. కుమారుడి మరణంపై తండ్రి అనుమానాలేమీ వ్యక్తం చేయలేదు.. ప్రేమ వ్యవహారం ఏమైనా ఉండి ఆత్మహత్య చేసుకున్నారా. ఏదైనా వివాదాల నేపథ్యంలో హత్య చేశారా అన్నది విచారణలో తెలియాల్సి ఉంది.

# పోరాటాల ఫలితంగానే కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్

విశాలాంధ్ర-మచిలీపట్నం : పోరాటాల ఫలితంగానే మంగళవారం 2014 సంవత్సరానికి ఐదు సంవత్సరాలు సర్వీసుఉన్న కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసు క్రమబద్ధీకరణ చేస్తానని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ రెగ్యులరైజేషన్ చేశారని నాయకులు అన్నారు. అనేక పోరాటాలలో ముందుకు నడిపిన ఏపీ ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాసరావుకి, ప్రధాన కార్యదర్శి కె.వి శివారెడ్డికి ఈ విజయంలో కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నమనీ ఆయన అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో ఆనందాలు వెల్లువిరిసేలా రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాన్ని అభినందనలు తెలియజేస్తున్నామని ఏపీ ఎన్జీవోస్ ఈస్ట్ కృష్ణ అధ్యక్షులు ఉల్లి కృష్ణ అన్నారు. మంగళవారం స్థానిక సర్వజన ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్జీవోస్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం జరిగిన మంత్రుల సమావేశంలో ఏపీ వైద్యవిధాన పరిషత్ 010 పద్దు కిందకు తీసుకురావడానికి, ఎప్పటినుండో ఎదురుచూస్తున్న కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ రెగ్యులరైజేషన్ చేస్తున్నందుకు పిఆర్సి కమిటీ నియమిస్తామని చెప్పినందుకు చీఫ్ సెక్రటరీకి గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ అందరికీ, మాట ఇచ్చి ఆ మాటను నిలబెట్టుకున్నందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షులు బెల్లంకొండ కోటేశ్వరరావు, ఏపీ ఎన్జీవో టౌన్ అధ్యక్షులు లక్ష్మణరావు, నర్సింగ్ అసోసియేషన్ అధ్యక్షురాలు గౌరీ,ఏపీ వివిపి టౌన్ అధ్యక్షులు భట్రాజు రాంబాబు, కాంట్రాక్టు ఎంప్లాయిస్ బాబా ఇతర నాయకులు ఉద్యోగులు కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణ యూనివర్సిటీ సీఈ ఎక్కడ

విశాలాంధ్ర-మచిలీపట్నం : 2023 మార్చి లో రాసిన ఫిఫ్త్ సెమిస్టర్ పరీక్షల ఎల్ ఎల్ బి రిజల్ట్స్ ఈ రోజు కి 76 రోజుల పూర్తి అయినా రిలీజ్ చేయకపోవటం కృష్ణ యూనివర్సిటీ అధికారుల నిర్లక్ష్యం అని బాలాజీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తీవ్ర ఇబ్బందిలు పడుతున్న లా విద్యార్థులు యూనివర్సిటీ కి ఫోన్ చేసిన ఎక్సమినేషన్ రిజల్ట్స్ , నోటిఫికేషన్ కి సంబంధిత ల్యాండ్ లైన్ నెంబర్ 08672-259213 కూడా పని చేయకపోవటం దురదృష్టం అని బాలాజీ అన్నారు. ఎందరో విద్యార్థులు జ్యూడిషల్ ప్రొమోషన్స్ కొరకు రిజల్ట్స్ కోసం ఎదురుచూస్తుంటే యూనివర్సిటీ నిర్లక్ష్యం వలన టైం లైన్ పూర్తి కావటం తో విద్యార్థులు అనర్హులు కావటం బాధాకరం అని అన్నారు. ప్రతి యూనివర్సిటీ పరీక్ష రాసిన తారీఖు నుంచి 40 రోజులో రిజల్ట్స్ విడుదల చేస్తున్నారు అని కానీ కృష్ణ యూనివర్సిటీ లో 100 రోజుల కి కూడా విడుదల చేయటం లేదని బాలాజీ అన్నారు. తక్షణమే యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్, రిజిస్టర్, కంట్రోల్లర్ ఆఫ్ ఎక్సమినేషన్ ( సీఈ) స్పందించి లా, సెమిస్టర్, సెమిస్టర్ రిజల్ట్స్ విడుదల చేసి సెమిస్టర్ పరీక్ష నోటిఫికేషన్ విడుదల చేయలి అని ఆయన డిమాండ్ చేసారు.

### అనుమానస్పదంగా భవన నిర్మాణ కార్మికుడి మృతి

విశాలాంధ్ర-పెడన : పట్టణం 6 వార్డు చెందిన ఎస్.కె మక్బుల్ బాష (32) భవన నిర్మాణ కార్మికుడు మృతి చెందిన సంఘటన పట్టణంలో చోటుచేసుకుంది. ఈ మేరకు సమాచారం అందుకున్న పెడన ఎస్ఐ తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతి పోలీసుల ప్రాథమిక అంచనా సమాచారం ప్రకారం వడదెబ్బ తగిలి మృతి చెందినట్టుగా భావించారు. కానీ వ్యక్తి ఒంటిపై కొన్ని గాయాలు ఉండటంతో నిర్మానుష్య ప్రాంతంలో వ్యక్తి మృతి చెందిఉండటంతో స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మూడు రోజులుగా మక్బుల్ బాష మద్యం సేవిస్తున్నాడని అతని బంధువులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో మృతదేహాన్ని మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించామని రిపోర్ట్ ఆధారంగా సమగ్ర దర్యాప్తు చేస్తామని ఎస్సై రవిచంద్ర కుమార్ తెలిపారు.

## అగ్ని ప్రమాదాలపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : అగ్ని ప్రమధాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని ఫైర్ స్టేషన్ అధికారి పి ఎస్.వి.వి ప్రసాద్ అన్నారు. మంగళవారం కమ్యునిటీ వైద్యశాలలోని వైద్యులకు, రోగులకు అగ్ని ప్రమాధాలపై అవగాహన కల్గించారు. అగ్నిప్రమాధాలు సంభవించిన ప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. వైద్య శాలలో ప్రత్యేకంగా మాక్‌డ్రిల్ నిర్వహించి అవగాహన కల్గించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది ఎ.ఎన్.ఎమ్ లు తదితరులు పాల్గోనగా ఫైర్ సిబ్బంది పాల్గోని అవగాహన కల్గించారు.

## కౌలు రైతు చట్టాన్ని సవరణ చేయాలి

విశాలాంధ్ర-కూచిపూడి : 2020 కౌలు చట్టాన్ని సవరణ చేసి భూ యజమాని సంతకం లేకుండా కౌలు రైతులకు సి సి ఆర్ సి లు ఇచ్చే విధంగా ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని చినముత్తేవిరైతు భరోసా కేంద్రం లో మంగళవారం కౌలు రైతులు వినతిపత్రం అందజేశారు. కృష్ణాజిల్లాలో కౌలు రైతులు 2లక్షల పైగా ఉన్నారని, వ్యవసాయంలో 80 శాతం మంది కౌలు రైతులు కొనసాగుతున్నారని ఆ వినతి పత్రంలో వివరించారు. అయితే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 2020లో పాత కౌలు చట్టాన్ని రద్దు పరచి సిసిఆర్సి చట్టాన్ని తెచ్చిందని గీత కవులు రైతులకు గుర్తింపుకార్డులు రావడం లేదని పేర్కొన్నారు. దీని మూలంగా కౌలు రైతులు అన్ని విధాల నష్టపోతూ ఈ పడదని పాట్లు పడుతున్నారని ఈ దశలో కొత్తగా తెచ్చిన చట్టాన్నిసవరణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పులి శివరామకృష్ణ, సిహెచ్ యోహాన్, ఎస్ సాయి కుమార్, కే సూర్యనారాయణ, శీలం నారాయణరావు, కే సాయి, ఎం వెంకటేష్ తదితరులు పాల్గొని గ్రామ వ్యవసాయ సహాయకురాలు ఆమనికి వినతి పత్రం అందజేశారు.

# కులం కట్టుబాట్ల పేరుతో రెండు కుటుంబాలు వెలివేత

### జిల్లాలో సంచలనం రేకెత్తించిన వైనం
### పోలీస్‌స్టేషన్‌కు చేరిన పంచాయితీ

విశాలాంధ్ర-మోపిదేవి : కులం కట్టుబాట్ల పేరుతో రెండు కుటుంబాలను గ్రామం నుంచి వెలివేసిన అత్యంత దారుణమైన సంఘటన మోపిదేవి మండలం వెంకటాపురం శివారు అన్నవరం లో చోటుచేసుకుంది. పెద్దలు ఇచ్చిన తీర్పు ప్రకారం గ్రామానికి చెందిన రెండు కుటుంబాల వారితో ఎవరైనా మాట్లాడితే వారికి రూ.1000 జరిమానా వారితో ఎవరైనా మాట్లాడినప్పుడు చూసి సమాచారం ఇస్తే రూ.500 బహుమానంగా ప్రకటించారు. అన్నవరం గ్రామానికి చెందిన మోపిదేవి-2 సచివాలయంలో పనిచేస్తున్న ఉద్యోగికి సంబంధించి స్థల వివాదం విషయమై గ్రామానికి చెందిన పెద్ద మనుషులు ఈ తీర్పును ఇచ్చారు. అయితే ఈ విషయాన్ని గ్రామంలో తాంతాం వేయిస్తున్న క్రమంలో వీడియో తీసిన మరో కుటుంబాన్ని సైతం వెలి వేశారు. గ్రామానికి చెందిన తుమ్మా వెంకట సీతారామయ్య, తుమ్మా రామకృష్ణ రెండు కుటుంబాలను వెలి వేసి పై విధంగా తీర్పునిచ్చారు.

**ప్రసార మాధ్యమాల్లో హల్ చల్ :-**

అన్నవరం గ్రామానికి చెందిన రెండు కుటుంబాలను కులం కట్టుబాట్ల పేరుతో పెద్ద మనుష్యులు వెలి వేసిన విషయం ప్రసార మాధ్యమాల్లో హల్ చల్ చేసింది. దీనిపై జిల్లా వ్యాప్తంగా మంగళవారం సంచలనం రేకెత్తించేలా సామాజిక మాధ్యమాల్లో హోరెత్తాయి. నేటి ఆధునిక యుగంలో సైతం ప్రజలను వెలివేసే పరిస్థితుల పట్ల ప్రజల మధ్య చర్చలు నెలకొన్నాయి. ఎంత తప్పు చేసినా గ్రామం నుంచి వెలి వేయటం పెద్ద మనుష్యలకు ఎలా సాధ్యమని, డా.బి.ఆర్. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం ప్రతీ మానవునికి హక్కులు కల్పించబడ్డాయని, హక్కులను కాలరాసే ధైర్యం గానీ, కులం కట్టుబాట్లు గానీ లేవని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. రాష్ట్రంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న మోపిదేవి మండలంలో ఇలాంటి సంఘటన జరగటంతో కృష్ణా వ్యాప్తంగా ఈ సంఘటన సంచలనం రేకెత్తించింది.

**పోలీస్ స్టేషన్ కు చేరిన పంచాయతీ :-**

సామాజిక మాధ్యమాల్లో రెండు కుటుంబాలను వెలి వేశారనే సంఘటన వెలుగులోకి రావటంతోపాటు ఇరు పక్షాల బాధితులు మోపిదేవి పోలీస్ స్టేషన్లో సోమవారం రాత్రి ఫిర్యాదు చేశారు. ఈ విషయమై చల్లపల్లి సీఐ బి.బి.రవికుమార్ ఇరువురి ఫిర్యాదులను స్వీకరించినట్లు తెలిసింది. కాగా సమస్యను పోలీస్ స్టేషన్ లో సర్దుబాటు చేసినట్టు సమాచారం.

## యోగం సర్వం సుఖం

విశాలాంధ్ర-పెదపారుపూడి : యోగ, ధ్యానం, మానసిక వికాసానికి, శారీరక దృఢత్వానికి ఎంతగానో ఉపయోగపడుతుందని యోగాను దినచర్యలో భాగంగా ప్రతి ఒక్కరు ముఖ్యంగా విద్యార్థులు చేయటం వలన సర్వం సుఖాంతం అవుతాయని విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు దంతనాల భాస్కరరావు మంగళవారం అన్నారు. మండల కేంద్రమైన పెదపారుపూడి గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతులలో భాగంగా విద్యార్థులతో యోగా చేయించి దాని యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. భారతీయ యోగా అంతర్జాతీయంగా పేరు ప్రఖ్యాతి గడించిందని ప్రపంచ దేశాల యూనివర్సిటీ లలో యోగ చేయటం మన యొక్క విధానాలే కారణమని ఆయన వివరించారు.

## విద్యార్థులలో ప్రతిభను వెలికి తీయాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : విద్యార్థులలో ప్రతిభను వెలికితీయాలని హెడ్ పోస్టమాస్టర్ సింహాద్రి రామలింగేశ్వరరావు అన్నారు. గ్రేడ్ 1 గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి శిక్షణా తరగతులలో భాగంగా 30 వ రోజు సోమవారం చిన్నారులకు ఉపాధ్యాయులు దేశభక్తి గీతాల పోటీ నిర్వహించారు. వీరిలో విజేతలు అయిన వి రోహిత్, సి.హెచ్ స్వాతి, డి నాగలక్ష్మి లు ప్రథమ, ద్వితియ, తృతియ స్థానాలలో నిలవగా బహుమతులు అందచేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు పుస్తక పఠనం, నీతి కథలు చెప్పడం, చిత్రలేఖనం,భగవత్‌గీత శ్లోకాలు, చదివించడం, డ్యాన్స్, ఇంగ్లీషు గ్రామర్, తెలుగు పద్యాలు, పాటలు పాడటం వంటివి సైకాలజిస్ట్ ఎ సీతారామ్ విద్యార్థులకు ప్రత్యేకంగా మోటివేషన్ క్లాస్ నిర్వహించగా సింహాద్రి రామలింగేశ్వరరావు విద్యార్థులలో ప్రతిభను వెలికితీసేందుకు దేశభక్తి గీతాలపై పోటీలు నిర్వహించారు. గ్రేడ్ 1 గ్రంథాలయ అధికారి ప్రభుదాసు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మత్తి శేషగిరిరావుతో పాటు పలువురు పాఠకులు, విద్యార్థులు, చిన్నారులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అందుబాటులోకి రానున్న ఈ-ఆటోలు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : క్లీన్ ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా ఇంటింటి చెత్త సేకరణకు ఈ-ఆటోలను రాష్ట్ర ముఖ్యమంత్రి గురువారం ప్రారంభించనున్నారని రాష్ట్ర పురపాలక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరి వై.శ్రీలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్లీన్ ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా రాష్ట్రంలో ఇంటింటి చెత్తను తడి, పొడి చెత్తగా వేరుగా సేకరించటానికి 516 ఈ-ఆటోలను ప్రభుత్వం అందించిందని, ఈ-ఆటోలను సీఎం క్యాంప్ కార్యాలయం నుంచి ప్రారంభిస్తారని తెలిపారు. శుక్రవారం నుండి ఈ-ఆటోలు అందుబాటులోకి వస్తాయని, తద్వారా మెరుగైన ఇంటింటి చెత్త సేకరణ నూరు శాతం చేయడానికి అవకాశం కలుతుందని తెలిపారు. ఇప్పటికే ప్రజారోగ్య కార్మికులకు దశల వారిగా ఆటోల డ్రైవింగ్ శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. ఈ-ఆటోల ప్రారంభోత్సవ కార్యక్రమ నిర్వహణకు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎండీ, సీడీఎంఏ, జిల్లా కలెక్టర్, విజయవాడ మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, మంగళగిరి-తాడేపల్లి కమిషనర్లకు విధులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.

## చంద్రబాబు నాయుడుని శాసనసభకు పంపే బాధ్యత బీసీలదే : బొడ్డు

విశాలాంధ్ర-పెడన : నారా చంద్రబాబు నాయుడు ని కౌరవ సభ నుండి గౌరవ సభకు పంపే బాధ్యత బీసీల దేనని రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు అన్నారు. మంగళగిరి జాతీయ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరంకి గురుమూర్తి అధ్యక్షతన జరిగిన బీసీ నేతల సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల సాధికార కమిటీల నిర్మాణం చాలా బాధ్యతాయుతమైనదని అన్నారు. తెలుగుదేశం పార్టీ సాధికార కమిటీల ద్వారా అన్ని సామాజిక వర్గాల నుండి నూతన నాయకత్వం ఏర్పడిందని ఈ నాయకత్వం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ఆయా కుల వృత్తుల సమస్యలను గుర్తించి వాటికి ఒక రూపం తీసుకువస్తే రాబో మేనిఫెస్టో లో వాటికి ప్రాధాన్యత చేకూరుతుందని అన్నారు.

**CHANGE OF NAME**

I, **MOHAMMED HABIBULLAH** (Old Name) S/o. **MOHAMMAD UBEDULLAH**, R/o. D.No.24/337, Janda Street, Ramanaidupeta, Machilipatnam-521001, Krishna District, Andhra Pradesh, have changed my name from **MOHAMMED HABIBULLAH** (Old Name) to **MOHAMMAD HABIBULLAH** (New Name). Hereafter my name is known as **MOHAMMAD HABIBULLAH.**

# సీఆర్ స్ఫూర్తితో ఉద్యమాలకు సిద్ధం కావాలి

## - ఘనంగా చంద్ర రాజేశ్వరరావు 109వ జయంతి

**విశాలాంధ్ర-విజయవాడ** : దేశాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవటం కోసం, లౌకికవాదాన్ని పరిరక్షించటం కోసం ప్రజాస్వామ్యవాదుల్ని, లౌకికవాదులను కలుపుకుని భవిష్యత్తులో జరిగే పోరాటాలకు సమాయత్తం కావాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పిలుపునిచ్చారు. చంద్ర రాజేశ్వరరావు (సీఆర్) 109వ జయంతిని సీపీఐ విజయవాడ నగర సమితి ఆధ్వర్యంలో పోలీస్ కంట్రోల్ రూం సమీపంలో ఉన్న చంద్ర రాజేశ్వరరావు విగ్రహం వద్ద మంగళవారం నిర్వహించారు. సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రామకృష్ణ దేశంలో భూ పోరాటాలు చేసి దాదాపు 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారని చెప్పారు. మతోన్మాద శక్తులో అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో ప్రమాదకర రాజకీయాలు నడుస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి తరుణంలో చంద్ర రాజేశ్వరరావు స్ఫూర్తితో కమ్యూనిస్టు శ్రేణులు మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సభకు అధ్యక్షత వహించిన సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో భూ పోరాటాలకు ఆద్యుడు సీఆర్ అన్నారు. కృష్ణాజిల్లాలో తనకున్న వందలాది ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేసి అనంతరం చల్లపల్లి జమిందార్ తను భూమి పంచాలని డిమాండ్ చేస్తూ భూ పోరాటాలకు ఆజ్యం పోశారని తెలిపారు. సీఆర్ సాగించిన భూ పోరాటాలు కమ్యూనిస్టు యోధులకు స్ఫూర్తిదాయకం అన్నారు. సీఆర్ లాంటి లౌకికవాది భౌతికంగా లేనందునే లౌకికవాదానికి కొంత మేరకు విఘాతం ఏర్పడిరదన్నారు. బీజేపీ దేశంలోని మతాల మధ్య చిచ్చుపెడుతుందని ఆరోపించారు. సీఆర్ స్ఫూర్తితో విజయవాడ కమ్యూనిస్టు ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లటానికి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ముందుగా చంద్ర రాజేశ్వరరావు విగ్రహానికి సీపీఐ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర కార్యదర్శి మూలి సాంబశివరావు, సీపీఐ నగర కార్యదర్శి వర్గ సభ్యులు తాడి పైడియ్య, కార్యవర్గ సభ్యులు సంగుల పేరయ్య, అప్పురుబోతు రాము, తూనం వీరయ్య, ఈమని దాము, కొడాలి ఆనందరావు, దోనేపూడి సూరిబాబు, విజయవాడ టాక్సీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కంచర్ల నాగేశ్వరరావు, డివిజన్ కార్యదర్శులు పడాల కనకారావు, పూసర్ల లక్ష్మణరావు, మూలి శివన్నారాయణ, పగిడికత్తుల రాము, కాళ్ళ చిన్నప్ప, దాసిన నారాయణరావు, బత్తుల తిరుపతయ్య, చింతాడ పార్వతి, రాచాకుల శ్రీనివాసరావు, సింగరాజు సాంబశివరావు, సయ్యద్ అప్సర్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### భూపోరాట యోధుడు... చంద్ర రాజేశ్వరరావు

**విశాలాంధ్ర-తిరువూరు:** భూ పోరాట యోధుడు కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు 109వ జయంతి సభ మంగళవారం తిరువూరు సుంకర వీరభద్రరావు భవన్లో జరిగినది. సీపీఐ నగర పంచాయతీ కార్యదర్శి మాలపాటి ఉదయ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు కామ్రేడ్ పసుపులేటి వెంకయ్య మాట్లాడుతూ నిస్వార్థ ప్రజానాయకుడు, కమ్యూనిస్టు ఉద్యమ నేత చంద్ర రాజేశ్వరరావు కృష్ణాజిల్లాలో పుట్టటం మన అదృష్టం అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీని దేశవ్యాప్తంగా బలోపేతం చేయడంలో ఆయన ప్రధాన పాత్ర పోషించి, ఎనలేని కృషి చేశారన్నారు. సీపీఐ పార్టీ చేసిన అనేక ఉద్యమాల్లో రాజేశ్వరరావు చూపిన తెగువ, సాహసోపేతమైన నిర్ణయాలు ఆయనకు జాతీయంగా, అంతర్జాతీయంగా గుర్తింపు తెచ్చిపెట్టాయని, రాజేశ్వరరావు చేసిన సేవలను గుర్తించి సోవియట్ రష్యా ప్రభుత్వం ఆర్డర్ ఆఫ్ లెనిన్ అవార్డు ఇచ్చి గౌరవించిందని వెంకయ్య తెలిపారు. ప్రపంచంలో ఏ నాయకుడికి దక్కని అరుదైన గౌరవం రాజేశ్వరరావు పొందారని, అదేవిధంగా వియత్నాం కమ్యూనిస్టు పార్టీ నిర్మాత జార్జ్ డెమిత్రో అవార్డు కూడా చంద్రకు లభించిందన్నారు. భారతదేశంలో రైతు సంఘాన్ని ఏర్పాటు చేసి రైతుల సమస్యలు అనేకం పరిష్కరించడంలో, సెంటు భూమి లేని నిరుపేదలకు భూపంపిణీ చేయడంలో కూడా ప్రధాన భూమిక పోషించిన ఘనత చంద్ర రాజేశ్వరరావు దన్నారు. అఖిల భారత వ్యగసాయ కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేయటంలో కీలకంగా వ్యవహరించిన ఆయన చల్లపల్లి రాజా మిగులు భూములను పేద ప్రజలకు పంచడంలో వీరోచితంగా పోరాడారని, కమ్యూనిస్టు పార్టీ లో పనిచేస్తున్న నేటి యువత చంద్ర రాజేశ్వరరావు పోరాట పటిమను ఆదర్శంగా తీసుకొని, ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గ సిపిఐ పార్టీ కార్యదర్శి ఎస్కె నాగుల్ మీరా మాట్లాడుతూ రాజేశ్వరరావు విద్యార్థి దశ నుండి కమ్యూనిస్టు పార్టీ వైపు ఆకర్షితులై భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు చేయడంలో ఎనలేని పాత్ర వహించారన్నారు. భారతదేశానికి స్వతంత్ర పోరాటంలో అగ్ర భాగాన పని చేశారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక రాష్ట్రం కావాలని కోరాటంలో ప్రధాన భూమిక వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరువూరు పట్టణ సహాయ కార్యదర్శి ఎస్కే సుభాని, ఏఐటియుసి తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి కామ్రేడ్ కొత్తపల్లి సుందర్రావు, బాణాల అశోక్, అయినాల ముత్తయ్య, పల్లవు మురళి, ఆటో యూనియన్ నాయకులు కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

### కమ్యూనిస్టులు రాజేశ్వరరావు అడుగుజాడల్లో నడవాలి

**విశాలాంధ్ర- నందిగామ:** భారత కమ్యూనిస్టు ఉద్యమ అగ్రనాయకులు భూపోరాట యోధులు కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు 109వ జయంతి స్థానిక సిఆర్భవన్లో మంగళవారం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు బలుసుపాడు రాంబాబు సీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలులర్పించారు. అనంతరం ఈ కార్యక్రమంలో సీపీఐ నందిగామ నియోజకవర్గ కార్యదర్శి చుండూరి సుబ్బారావు మాట్లాడుతూ చంద్ర రాజేశ్వరరావు విద్యార్థి దశ నుండి కమ్యూనిస్టు పార్టీ వైపు ఆకర్షితులై భారత కమ్యూనిస్టు పార్టీని దేశ వ్యాప్తంగా ఏర్పాటు చేయడంలో ప్రధాన పాత్ర పోషించి ఎనలేని కృషి చేశారని, జాతీయంగా అంతర్జాతీయంగా గుర్తింపు పద్ద నాయకుడు అన్నారు. అదేవిధంగా భారతదేశంలో రైతు సంఘాన్ని వ్యవసాయ కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేయడంలో ప్రధాన భూమిక వహించారని, చల్లపల్లి రాజా మిగులు భూములను పేద ప్రజలకు పంచడంలో వీరోచిత పోరాటం చేశారన్నారు. ఈనాటి యువ కమ్యూనిస్టులు రాజేశ్వరరావు అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సహాయ కార్యదర్శి కట్టా చామంతి, మండల కార్యదర్శి మన్నె హనుమంతరావు, ఏఐవైఎఫ్ అధ్యక్షులు జిల్లేపల్లి తుఫాన్ బాబు ఏఐవైఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మౌలాలి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు చీరలు పంపిణీ

**విశాలాంధ్ర - విజయవాడరూరల్ :** సీపీఐ నగర కార్యదర్శి వర్గసభ్యులు కేవీ.భాస్కరరావు, నిర్మల 44వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం దివ్యాంగులకు, వృద్ధులకు చీరలు, పండ్లు, అన్నవితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సీపీఐ 58వ డివిజన్ సింగ్నగర్లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ వేడుకల్లో పాల్గొన్న సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనేపూడి శంకర్ మాట్లాడుతూ అజిత్సింగ్ నగర్ ప్రాంతంలో భాస్కరరావు కరోన కష్టకాలంలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించారని గుర్తు చేశారు. అనంతరం సీపీఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు మాట్లాడుతూ భాస్కరరావు ప్రజా సమస్యలను పరిష్కరించడంలోనే కాకుండా సేవా కార్యక్రమాలను నిర్వహించడంలో కూడా ముందంజలో ఉన్నారని చెప్పారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను ఆయన మరిన్ని నిర్వహించాలని కోరారు. ముందుగా 44వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా భాస్కరరావు దంపతులకు దోనేపూడి శంకర్, జి.కోటేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు ఎల్.శివకుమార్, సీపీఐ 58,61 డివిజన్ కార్యదర్శులు లక్ష్మీనారాయణ, కుచ్చర్లపాటి రామరాజు, ఎస్కె.సుభాని, సీపీఐ స్థానిక నాయకులు సిహెచ్.గురవయ్య, టి.బ్రహ్మజీ,పి.నాగరాజు,డి.పుష్ప, కుటుంబసభ్యులు కెవి.నిర్మల, కె.భాను,కె.గృహలక్ష్మి, కె.జయలక్ష్మి,చిన్నారులు పూజితలక్ష్మి, చైత్రసాయిశ్రీ, చరణ్, మనస్విని,కె.యశ్విన్, కె.యశ్విక స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# సౌత్ ఇండియాలో బ్యాంక్ సేవల్లో నెంబర్1

## ది విశాఖ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ చలసాని రాఘవేంద్రరావు

**విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్):** సౌత్ ఇండియా లో ది విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంక్ సేవలలో నెంబర్ వన్ అని చైర్మన్ చలసాని రాఘవేంద్రరావు అన్నారు. ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ విజయవాడ వన్టౌన్ బ్రాంచ్ సభ్యుల మహాసభ మంగళవారం డైరెక్టర్ పొట్లూరి వెంకట రామారావు అధ్యక్షతన విజయవాడ వన్టౌన్ విన్నకోట వీధి రాజా నివాస్ మొదటి అంతస్తులోని శ్రీరస్తు ఫంక్షన్హాల్లో నిర్వహించారు. మహాసభను ఉద్దేశించి రాఘవేంద్రరావు మాట్లాడు తూ విశాఖ కో-ఆపరేటివ్ బ్యాంక్ నిర్వహణ ప్రజల డబ్బులతో సంస్థ నడుస్తుందని అందరి సహకారంతో, విశ్వాసంతో ముందుకెళ్తుందదన్నారు. ఒక్కరికి పెత్తనం ఉండకుండా ప్రజలందరికీగా సేవలందిస్తుందన్నారు. బ్యాంకింగ్ రంగంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పెత్తనం చేస్తుందని, వందలో 56 మంది కోటీశ్వరులకు, పారిశ్రామిక వ్యక్తులకు, వాణిజ్య వర్గాలకు అప్పులు ఇస్తున్నారన్నారు. అప్పులు కట్టలేకపోతే వాటిని మాఫీ చేస్తూ ప్రభుత్వం సహకారం పూర్తిగా ఉందన్నారు. బ్యాంకులు బతికించటానికి ప్రభుత్వం ప్రజల నుండి పన్నుల రూపంలో 140 కోట్ల రూపాయలు వసూలు చేసి, 1,86 వేల కోట్ల రూపాయలు లాభాలు వచ్చే రీతిగా ఆర్బిఐ పనిచేస్తుందన్నారు. ఈ సంస్థ మనుషులని నమ్మకుండా కాగితాలను నమ్ము తుందన్నారు. బ్యాంకు సభ్యులకు ఉన్న హక్కులను ఆర్బిఐ గుర్తించట్లేదన్నారు. ఎఫ్డిఐ, రైల్వేలైను, విమానయానం, గాలి మరల కరెంటు ఉత్పత్తి పరిశ్రమలకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. 38 మంది దొంగలు మన దేశాన్ని నుంచి పారిపోయా రని గుర్తుచేశారు. సామాన్య ప్రజలకు, మహిళలకు, సేవలకు, వివాహాలకు ప్రాధాన్యత ఇవ్వట్లేదని తెలిపారు. ఈ విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంకు విజయవాడ వన్టౌన్ బ్రాంచ్ ద్వారా కరోనా సమయంలో కష్టాలలో ఉన్న వారికీ సాయంచేసి ఆదుకున్నామన్నారు. సామాన్య ప్రజలకు కష్టజీవులకు నిజాయితీప రులకు వీరందరి కోసం నిరంతరం వన్ టౌన్ బ్రాంచి పనిచేస్తుందని తెలిపారు. విజయవాడ వన్ టౌన్ ప్రాంతంలో బ్రాంచి ఒక సామాజిక సంస్థగా ప్రజలందరి జీవన పరిస్థితులను అభివృద్ధికి పని చేయటానికి సిద్ధంగా ఉందన్నారు. సభ్యులకు సహకారం అందించాలని కోరారు. డైరెక్టర్ చిన్నం కోటేశ్వరరావు మాట్లాడుతూ సహకార బ్యాంకు అధునాతన పద్ధతులతో ప్రజలకి చేరువుగా ఉంటూ సేవలు అందిస్తుందన్నారు. సభ్యులకు డిజిటల్ సేవలు, విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు, ఈఎంఐ సక్రమంగా చెల్లించిన వారికి వడ్డీ రాయితీ పథకాలతో సభ్యులందరికీ చేరువైందన్నారు. జోనల్ మేనేజర్ సిహెచ్ వి ఆర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ దేశంలో అగ్రగామి సంస్థగా విశాఖ పట్నం కోపరేటివ్ బ్యాంక్ నిలిచిందన్నారు. 93 861 సభ్యులుగా ఉన్నారన్నారు. 35 కోట్లు షేర్ క్యాపిటల్ ఉందని తెలిపారు. 150 14 బ్యాంకులలో మన సంస్థ నాలుగో స్థానంలో ఉందన్నారు. అంచ మేనేజర్ సిహెచ్ సత్యనారాయణ మాట్లాడుతూ 2017లో విజయవాడ వన్ టౌన్ బ్రాంచ్ ని 49వ బ్రాంచిగా ఏర్పాటు చేసుకొని ఆరవ సంవత్సరంలోకి అడుగుపెట్టిందన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో బ్రాంచి సాధించిన పనితీరును ఆర్థిక గుణాంకాలతో బలాలు బలహీనతలు విశ్లేషణ నివేదికను సభ్యులకు చదివి వినిపించారు. గర్రె కొండలరావు, మహమ్మద్ పర్వేజ్, మదక రాధిక, పిల్లా సుబ్రహ్మణ్యం వీరిని మళ్లీ కమిటీ సభ్యులుగా తిరిగి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# సాగునీరు, మద్దతు ధరకే ప్రాధాన్యత

**విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) :** జిల్లాలో రైతులకు ఖరీఫ్ కోసం సాగునీటిని ఏ ప్రభుత్వంలోనూ జూన్ నెల ప్రారంభంలోనే విడుదల చేసిన చరిత్ర లేదని గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. కృష్ణా జిల్లా 38వ, ఎన్టిఆర్ జిల్లా 2వ నీటి పారుదల సలహా మండలి సమావేశం మంగళవారం స్థానిక నీటి పారుదల సర్కిల్ ఆవరణలోని రైతు శిక్షణ కేంద్రంలో నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. 7న ఖరీఫ్కు కాలువలతో నీటిని విడుదల చేస్తారన్నారు. సముద్రంలోకి వృధాగా పోతున్న నీటిని నిలువ చేసేందుకు కృష్ణా డెల్టాదిగువ ప్రాంతంలో 2 బ్యారేజ్లు, ఎగువ ప్రాంతంలో దాములూరు వద్ద బ్యారేజ్ నిర్మించేందుకు అంచనాలు రూపొందించామని, వీటికి పాలన అనుమతులు రావాల్సి ఉందన్నారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు అంచనాలను సవరించేందుకు సీఎం చేసిన కృషి ఫలించి కేంద్ర క్యాబినెట్ సమావేశంలో తీర్మానం ద్వారా రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఎన్టిఆర్, కృష్ణా జిల్లాల కలెక్టర్లు ఎస్.డిల్లీరావు, రాజాబాబు మాట్లాడుతూ జిల్లాలోని సాగునీటి పంపిణీలో ఏమైనా లోపాలు, ఇబ్బందులుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. సాగునీటి కాలువల మరమత్తు పనులకు టెండర్ల ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసినట్లయితే ఏప్రిల్, మే నెలలోనే పూడికతీత, గుర్రపుడెక్క తొలగింపు పనులు పూర్తి చేసుకుని జూన్లో సాగునీరు విడుదలకు కాలువలు సిద్ధంగా ఉంటాయని తెలిపారు. ఎమ్మెల్యేలు కే.అనీల్కుమార్, ఎస్.రమేష్ ఎమ్మెల్సీ ఎం.అరుణ్కుమార్, తమ ప్రాంతాల్లో కాలువలు, మిని సాగునీటి ప్రాజెక్టుల్లో జరుగుతున్న పనులు సత్వరమే పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్, పులిచింతల ఎస్ఇలు తిరుమలరావు, శ్రీరామకృష్ణ పాల్గొన్నారు.

### గ్రూప్ 1 మెయిన్స్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన డీసీపీ

**విశాలాంధ్ర-విజయవాడ క్రైం:** గ్రూప్ 1 మెయిన్స్ పరీక్ష కేంద్రాన్ని డీసీపీ మోకా సత్తిబాబు తనీఖీ చేశారు. ఈనెల 3వతేదీన నుంచి నగరంలో జరుగుతున్న ఏ.పి.పి.ఎస్.సి.(గ్రూప్-1) పరీక్షలు నేపధ్యంలో ఎక్కడా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించేందుకు నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా పరీక్షలు జరుగు కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్త్ ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటి పోలీస్ కమీషనర్ మోకా సత్తిబాబు కేబీఎన్ కళాశాల, పొట్టి శ్రీరాములు కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ కళాశాలలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి పోలీస్ అధికారులకు పరీక్షా కేంద్రాల సంబంధిత అధికారులకు పలు సూచనలు సలహాలను అందించారు. ఆయనతో పాటు ఎస్పీ సీఐ వెంకటేశ్వర్లు, టూటౌన్ సీఐ సుబ్రహ్మణ్యం, ఎస్సై షబ్బీర్లు ఉన్నారు.

### ఉపాధ్యాయ బదిలీలపై గురువుల ఆగ్రహం

**విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్:** ఉపాధ్యాయ బదిలీలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాలపై ఉపాధ్యాయులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వ్యాయామోపాధ్యాయ పోస్టులను, మండల కేంద్రాల్లో ఉన్న ఉపాధ్యాయ పోస్టులను బ్లాక్ చేసి, బదిలీల ప్రక్రియకు అనుమతించడాన్ని ఉపాధ్యాయసంఘాల నేతలు విమర్శిస్తున్నారు. న్యాయం చేయాలని కోరుతూ కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల వ్యాయామోపాధ్యాయసంఘం నాయకులు విద్యాశాఖ(సర్వీసెస్) జాయింట్ డైరెక్టర్ రామలింగంను కలసి మంగళవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆయా జిల్లాల అధ్యక్షులు మాసిల మని, ఎం.రమేష్ తదితరులు పాల్గొన్నారు. జీవో నెం.117 ద్వారా అన్ని ఖాళీలను భర్తీలో చూపాలని తాము కోరామని, 1:2 పద్ధతిలో బదిలీలు చేపడతామని ఆయన హామీ ఇచ్చారని వారు పేర్కొన్నారు. మరోవైపు డీటీఎఫ్ ఉపాధ్యాయసంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు, ఫ్యాప్టో కోచైర్మన్ గంధం రామారావు ఉపాధ్యాయ పోస్టుల బ్లాక్ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. అన్ని ఖాళీలను బ్లాక్ చేయకుండా బదిలీల్లో చూపాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

### సుధాకర్ నిజాయితీకి అభినందనలు

**విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) :** ఆటో డ్రైవర్గా విదులు నిర్వర్తిస్తున్న రాణీగారితోట చలసానినగర్లోని శ్రీ చలసాని ఆటోరిక్షా వర్కర్స్ యూనియన్ సహాయకార్యదర్శి అయిన కూరాకుల సుధాకర్ నిజాయితీని పలువురు ప్రముఖులు అభినందించారు. సుధాకర్ శనివారం ఆటో నిర్వహిస్తుండగా ఓ ప్రయాణీకుడు తన ఆటోలో ప్రయాణిస్తూ తన విలువైన ల్యాప్ట్యాప్ను ఆటోలో మర్చిపోయి అక్కడ నుంచి వెళ్లిపోయారు. తరువాత దీన్ని గమనించిన సుధాకర్ యూనియన్ బాధ్యులకు ఈ విషయం తెలిపి అనంతరం యూనియన్ నాయకుల సమక్షంలో స్థానిక పోలీసుస్టేషన్లో పోలీసులకు అందజేశారు. దీంతో పోలీసులు సుధాకర్, చలసాని ఆటో రిక్షా వర్కర్స్ యూనియన్ బాద్యులకు అభినంధనలు తెలిపారు. క్రమశిక్షణతో కూడిన నిజాయితీ కలిగిన సుధాకర్ యూనియన్కు మంచి పేరు తీసుకువచ్చారని పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా చలసాని నగర్ సీపీఐ ఇన్ఛార్జ్, పార్టీ నగర కార్యవర్గ సభ్యులు సంగుల పేరయ్య సమక్షంలో సుధాకర్ను చిరు జ్ఞాపికతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమం లో యూనియన్ అధ్యక్షులు గోసాల జోజి, కార్యదర్శి గొట్టిముక్కల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు తిరువూరి ఖాశిం, కోశాధికారి చింతల శ్రీనివాసులు, ఆహ్వానితులు, సీపీఐ 18వ డివిజన్ కోశాధికారి పాశం ఆంజనేయులు, సహాయ కార్యదర్శి కూరాకుల స్టాలిన్, కమిటీ సభ్యులు జల్ది కుమార్, నాగేశ్వరరావు, కొనగంటి ప్రసాద్, చింతగుంట సుధాకర్, పలువురు తొటి ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొని ప్రశంశించారు.

# విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

## రేపు సీపీఐ జిల్లా కార్యవర్గ సమావేశం

**విశాలాంధ్ర-విజయవాడ :** సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సమావేశం 8వ తేది గురువారం ఉదయం 11 గంటలకు విజయవాడలోని దాసరి భవన్లో జరుగుతుందని పార్టీ సిల్లా కార్యదర్శి సీహెచ్.కోటేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ పాల్గొం టారని పేర్కొన్నారు. సభ్యులందరూ సకాలంలో హాజరు కావాలని కోరారు.

## భూ సాధనే లక్ష్యంగా భూ ఆక్రమణోద్యమాలకు సన్నద్ధం కావాలి

### -సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సీహెచ్.కోటేశ్వరరావు పిలుపు

**విశాలాంధ్ర-విజయవాడ :** పేదరికం నుంచి విముక్తి చెందాలంటే సాగు భూమిని సాధించడమే లక్ష్యంగా ఉధృతమైన భూ ఆక్రమణోద్యమాలకు పేదలంతా సన్నద్ధం కావాలని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సీహెచ్.కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. విజయవాడ రూరల్ మండలం కొత్తూరు తాడేపల్లిలో గిరిజన సమాఖ్య నాయకులడు భూక్యా దేశ్యానాయక్ అధ్యక్షతన జరిగిన నిరుపేద గిరిజనుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. అటవీ భూములను పంచి, ఆ భూములపై హక్కు కల్పించి, ఫలసాయం పొందే అవకాశం కల్పించే చట్టాలున్నా పాలకుల నిర్లక్ష్యం, చిత్తశుద్ధి లేకపోవటం వల్ల గిరిజన పేదలు మరింత దారిద్ర్యాన్ని అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదరికం నుంచి బయట పడాలంటే గిరిజనులంతా చైతన్యవంతమై సమైక్యంగా ఉద్యమించినప్పుడే అది సాధ్యమన్నారు. సీపీఐ వ్యవసాయ కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో దున్నేవానికే భూమి కావాలని దశాబ్దాల పాటు పెద్ద ఎత్తున నిర్వహించిన పోరాటాల ఫలితంగా బూ సంస్కరణల చట్ట వచ్చినా జల్లెడలో పోసిన నీరులాగా చట్టం నీరుగారి పోయిందన్నారు. దేశంలో ఉన్న పేదవాళ్లకు సెంటు భూమి దక్కలేదని ప్రత్యక్ష భూ ఆక్రమణోద్యమాల నిర్వహణ ద్వారా మాత్రమే పేదలకు కొంత మేరకైనా భూములు దక్కాయని కోటేశ్వరరావు వివరించారు. ఎన్టీఆర్ జిల్లాలో గిరిజనులు పెద్ద సంఖ్యలో ఉన్నారని వీరు నిష్టదరిద్ర్యాన్ని అనుభవిస్తున్నా పాలకులు పట్టించుకోకపోవటం కేవలం ఓట్లు కోసం వినియోగించుకోవటం అత్యంత దారుణమంటూ పాలకులపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గిరిజనుల బ్రతుకులు బాగు పడాలంటే పోరుబాటకు సంసిద్ధులు కావాల్సిందేనని సూచించారు. విపయజవాడ రూరల్ మండల కార్యదర్శి ఉప్పె నరశింహారావు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా పేదలకు భూమి సాధించి పెట్టాలనే లక్ష్యంతో స్థానికంగా సీపీఐ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన భూపోరాటాలను వివరించారు. గిరిజనులు సరిగా కలిసి రానందువల్లే నష్టం జరిగిందన్నారు. ఇప్పటికైనా ముందుకు సాగాలన్నారు. గిరిజన నాయకులు భూక్యా దేశ్యా నాయక్ కంపా లక్ష్మయ్య, భూక్యా గోపి నాయక్, ఇస్లావతు గోపి నాయక్, ఒడ్ల పుల్లారావు, తుపాకుల రాయప్ప, చవుటూరి రవి, ఇండ్ల రాంబాబు తదితరులు నాయకత్వం వహించారు.

## మహిళలు, గర్భిణీలు కేంద్ర పథకాలు వినియోగించుకోండి

### కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి భారతి ప్రవీణ్ పవార్

**విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) :** గ్రామీణ మహిళలు, గర్భిణీలు కేంద్ర పథకాలను వినియోగించుకోవాలని కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి భారతి ప్రవీణ్ పవార్ పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిధిలోని జి.కొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం మంత్రి భారతి ప్రవీణ్ పవార్ సందర్శిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్వహిస్తున్న పథకాలను వినియోగించుకొని మహిళా సాధికారత సాధించాలని, ప్రధాన మంత్రి మాతృత్వ వందన యెజన ద్వారా నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు నగదు ప్రోత్సాహకం అమలు తీరు, మహిళా శిశు సంక్షేమం భాగంగా పోషణ అభియాన్ పథకం ద్వారా గర్భిణీలకు, బాలింతలకు అందుతున్న పోషకాహార పంపిణీ, లబ్ధిదారుల వివరాలు, ఎస్ఏయం, బంఏయం, పిల్లలకు పోషకాహారం పంపిణీ తదితర విషయాలను వివరించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రధాన మంత్రి మాతృత్వవందన యోజన లబ్దిదారులతో ముఖాముఖిగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్వో డాక్టర్ ఎం.సుహాసిని, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ నళినిదేవి, పీహెచ్సీ వైద్యాధికారులు డాక్టర్ శ్రీకళ్యాణి, డాక్టర్ రామ్నరేష్, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వీధి కుక్కల దాడిలో బాలికకు తీవ్రగాయాలు

**విశాలాంధ్ర-విజయవాడ (వన్టౌన్):** వీధి కుక్కలు దాడి చేయడంతో ఐదేళ్ల బాలిక, వృద్ధురాలకు తీవ్రగాయాలయ్యాయి. మంగళవారం విజయవాడ వాగుసెంటర్లో ఈఘటన జరిగింది. వాగుసెంటర్కు చెందిన సాయి లక్ష్మీ, గోపికృష్ణ దంపతులకు ముగ్గురు సంతానం. ఐదేళ్ల చిన్న కుమార్తె అమ్మమ్మతో కలిసి ఇంట్లో నుండి బయటకు వచ్చింది. తిరిగి వెళ్తున్న సమయంలో వీధి కుక్కలు దాడి చేయడంతో బాలికతో పాటు వృద్ధురాలికి తీవ్ర గాయాలయ్యాయి.వెంటనే స్థానికులు ఇద్దరిని ఆస్పత్రికి తరలించారు. గత కొన్ని నెలలుగా వీధి కుక్కలు దాడులు ఎక్కువవుతున్న కార్పొరేషన్ అధికారులు అప్రమత్తం కాకపోవడం వల్లే ఇటువంటి దాడులు రోజురోజుకి పెరుగుతున్నాయని స్థానిక ప్రజలు ఆరోపించారు. ఇదే తరహా గతంలో దాడులు జరిగాయన్నారు. ప్రజల ప్రాణాలు పోతేగాని కార్పొరేషన్ అధికారులు స్పందించరేమో అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే స్థానికుడు మహేష్ వీధి కుక్కలకు ఆహారం మాంసం వేస్తాడని, ఎన్ని సార్లు చెప్పిన తన పద్ధతి మార్చుకోలేదని ఆ కుక్కలే బాలిక పై దాడి చేశాయని కుటుంబ సభ్యులు ఆరోపించారు. వీధి కుక్కల దాడికి కారణమైన మహేష్ పై బాలిక తల్లి ఫిర్యాదు చేసింది. విజయవాడ టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

### ఇబ్రహీంపట్నం తహసీల్దార్గా శ్రీనివాసరావు

**విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం :** ఇబ్రహీంపట్నం తహసీల్దార్ గా ఎం.శ్రీనివాసరావు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న తహసీల్దార్ ఎం సూర్యారావు జగ్గయ్యపేటకు బదిలీ కాగా సీసీఎల్ లో పనిచేస్తున్న శ్రీనివాసరావు బదిలీపై ఇక్కడికి వచ్చారు.

### నర్సింగ్ విద్యార్థినిపై అసభ్యప్రవర్తన చేసిన ప్రిన్సిపాల్ అరెస్టు

**విశాలాంధ్ర-విజయవాడ (వన్టౌన్):** నర్సింగ్ విద్యార్థినిపై అసభ్యప్రవర్తన చేసిన ప్రిన్సిపాల్ రవీంద్రెడ్డిని విజయవాడ టూటౌన్ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. భద్రచలంకు చెందిన యువతి అంబాపురంలోని నవోదయ కాలేజ్ ఆఫ్ నర్సింగ్లో నర్సింగ్ కోర్సు చేస్తుంది. గత నెల నుండి యువతి పై ప్రిన్సిపాల్ అసభ్యకరంగా ప్రవర్తించాడు. దీంతో ఆ యువతి తల్లిదండ్రులకు జరిగిన విషయం చెప్పింది. ఈమేరకు బాధితురాలు ఫిర్యాదు మేరకు పోలీసులు ప్రిన్సిపాల్ను అరెస్టు చేశారు.

# సచివాలయాల సేవలు భేష్

## కేంద్ర జల జీవన్ మిషన్ కార్యదర్శి విని మహాజన్

**విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) :** గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా అన్ని రకాల సేవలను ప్రజలకు అందుబాటులో ఉంచటం అభినందనీయమని కేంద్ర జల జీవన్ మిషన్ కార్యదర్శి విని మహాజన్ అన్నారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం జూపూడి, మైలవరం మండలం పొందుగుల గ్రామాల్లో ఆమె మంగళవారం పర్యటించారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య కార్యక్రమాలు, సురక్షిత మంచినీటి లభ్యత అంశాల్లో కేంద్రం అందిస్తున్న నిధులతో చేపట్టిన కార్యక్రమాలను ఆమె పరిశీలించారు. జూపూడి గ్రామం ఇప్పటికే బహిరంగ మలవిసర్జన రహిత గ్రామంగా కేంద్రం గుర్తించినట్లు తెలిపిన ఆమె సురక్షిత మంచినీరు కూడా గ్రామ ప్రజలకు అందిస్తున్న తీరు వివరాలు తెలుసుకున్నారు. గ్రామీణ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయ వ్యవస్థ పనితీరును, సేవలను ఆమె కొనియాడారు. ఇటువంటి వ్యవస్థ రూపకల్పన చేసిన సీఎం ఆలోచన అభినందనీయమన్నారు. గ్రామంలో నిర్వహిస్తున్న రైతు భరోసా కేంద్రం, చెత్త నుంచి సంపద తయారు చేసే వ్యవస్థ కూడా గ్రామీణ ప్రజల అవసరాలు తీర్చేందుకు ఉపయోగపడతాయన్నారు. ఆయా వ్యవస్థల అధికారులతో ఆమె ముఖాముఖిగా మాట్లాడి పలు వివరాలను తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకే కేంద్రం వివిధ పథకాలకు నిధులు అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. గ్రామీణ మహిళల రక్షణకు నియమించిన మహిళా సంక్షేమ, గ్రామాల్లో మహిళల రక్షణకు తీసుకుంటున్న చర్యల వివరాలను ఆమె తెలుసుకున్నారు. డాక్టర్ వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ ద్వారా అందిస్తున్న వైద్య సేవలను కేంద్రంలోని వైద్యుల ద్వారా తెలుసుకొని వారిని అభినందించారు. గర్భిణీ స్త్రీలకు, చిన్నారులకు పోషకాహారం వంటి అంశాలను తెలుసుకునేందుకు గ్రామంలోని, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. డ్వాక్రా మహిళలతో కూడా ఆమె మాట్లాడారు. స్వయం సహాయక సంఘాల పనితీరు బాగుంటేనే గ్రామీణ మహిళల జీవితాలు సంతోషంగా ఉంటాయని అన్నారు. గ్రామాల అభివృద్ధికి వివిధ పథకాలకు వస్తున్న విధుల వివరాలను రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు రూరల్ డెవలప్మెంట్ ప్రత్యేక ప్రదానకార్యదర్శి బుడితి రాజశేఖర్, కేంద్రం ప్రభుత్వ నిధులతో జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు వివరించారు. ఈ కార్యక్రమంలో జేసీ డాక్టర్ పీ.సంపత్ కుమార్ సబ్ కలెక్టర్ అజిత్ సింగ్, డీపీవో జే.సునీత, డీఆర్డీఎ పీడీ కే.శ్రీనివాస్, ఎంపీడీవో రామకృష్ణ నాయక్, తహశీల్దార్ సూర్యారావు, జూపూడి గ్రామ సర్పంచ్ కాకి దేవమాత, జెడ్పీ వైస్ చైర్మన్ గరికపాటి శ్రీదేవి పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి కల్యాణం

**విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) :** విజయవాడ చిట్టినగర్‌లోని వేంచేసివున్న శ్రీ పద్మావతి గోదాదేవి సమేత గరుడాచల స్థిత శ్రీ వేంకటేశ్వరస్వామి వార్ల పుష్కర (12 వ) బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం సాయంత్రం శ్రీవారి కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్.పి. సిసోడియా బ్రహ్మోత్సవాల్లో శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. ఆయనకు పాలక వర్గం కమిటీ సాదరంగా స్వాగతం పలికి సత్కరించారు. పెద్ద సంఖ్యలో భక్తులు, ముఖ్యంగా మహిళ భక్తులు విచ్చేసి ఈ కళ్యాణోత్సవంలో పాల్గొని తరించారు. శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మీ అమ్మవార్ల దేవస్థానం కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, గౌరవ అధ్యక్షులు బెవర సూర్యనారాయణ,కార్యదర్శి మరుపిళ్ళ హనుమంతరావు, కోశాధికారి పిళ్ళా శ్రీనివాసరావు తదితర కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా 6వ తేదీ ఉదయం నిత్య హోమం, బలిహరణాదులు, పంచసూక్త హోమం, సామూహిక కుంకుమార్చన, లోక కళ్యాణార్థం హోమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 250 మంది మహిళలు పాల్గొని కుంకుమార్చన చేశారు. స్త్రీలందరూ ముత్తైదువులుగా ఉండాలని ,ఆయురారోగ్య ఐశ్వర్యాలతో విలసిల్లాలని ఈ హోమాలు, కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో దేవస్థానం ప్రధాన అర్చకులు వినుకొండ రామరత్నమాచార్యులు, ఆలయ సహాయ అర్చకులు శ్రీనివాసుల గోపీనాథ్ , తిరుమల తిరుపతి దేవస్థానం విద్యార్థులు ఈ కార్యక్రమాల్లో రిత్వికులుగా పాల్గొంటున్నారు. కాగా ఉదయం, సాయంత్రం శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. చిట్టి తిరుపతి గా పేరు పొందిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం భక్తజనులతో కళకళలాడింది. ఈ బ్రహ్మోత్సవాల్లో పోట్నూరి దుర్గాప్రసాద్, మజ్జి ఈశ్వరరావు, కామందుల నరసింహారావు, పిళ్ళా విజయ్, పోతిన బేసికంటేశ్వరుడు , మజ్జి శ్రీనివాసరావు, గూడేల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సర్వో హైపర్ స్పోర్ట్స్ ఎఫ్5, సర్వో గ్రీజ్ మిరాకిల్‌ను విడుదల

**విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్):** సర్వో బ్రాండ్ అంబాసిడర్, ప్రముఖ భారతీయ చలనచిత్ర నటుడు జాన్ అబ్రహం, న్యూఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో మోటార్‌సైకిళ్ల కోసం పూర్తి సింథటిక్ 4టి ఇంజిన్ ఆయిల్ సర్వో హైపర్ స్పోర్ట్స్ ఎఫ్5ను విడుదల చేశారు. దీనితో పాటు ఒక వినూత్నమైన ప్రీమియం గ్రీజు సర్వో గ్రీజ్ మిరాకిల్ ను కూడా ఇండియన్ ఆయిల్ ఛైర్మన్ ఎస్ఎం వైద్య, బోర్డు సభ్యులు, ఛానెల్ భాగస్వాములు, కార్పొరేషన్‌లోని సీనియర్ అధికారులతో పాటు కస్టమర్‌ల సమక్షంలో ఈ సరికొత్త ఉత్పత్తులను ఆవిష్కరించారు. 4టి ఇంజిన్ ఆయిల్‌ను విడుదల చేసిన అనంతరం జాన్ అబ్రహం మాట్లాడుతూ, "ఒక ఉద్వేగభరితమైన బైకర్‌గా, నేను సర్వో హైపర్‌స్పోర్ట్ ఎఫ్5 మోటార్‌సైకిల్ ఇంజన్ ఆయిల్ అద్భుతమైన ఆవిష్కరణలో భాగమైనందుకు ఆనందంగా ఉందన్నారు.

## వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ చార్లీ 777, డ్రామా జూనియర్స్ సీజన్ 6 ప్రారంభం

**విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్):** తెలుగు ప్రేక్షకులకు అంతులేని వినోదం అందించే జీ తెలుగు ఈ ఆదివారం మరింత వినోదం అందించేందుకు సిద్ధమైంది. థియేటర్లలో విడుదలై ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్న ఫన్ అండ్ ఎమోషనల్ డ్రామా చార్లీ 777ని వరల్డ్ ప్రీమియర్ గా ఈ ఆదివారం అందిస్తోంది. అలాగే చిన్న పిల్లల్లోని టాలెంటిని ప్రోత్సహిస్తూ వారి భవిష్యత్తుకు బాటలు చూపే సక్సెస్ఫుల్ రియాలిటీ షో డ్రామా జూనియర్స్ తదుపరి సీజన్తో మీ ముందుకు రానుంది. తెలుగు చిత్ర పరిశ్రమ ప్రముఖ నటీనటులు జయప్రద, బాబు మోహన్, శ్రీదేవి విజయ్కుమార్ ఈ షోకు జడ్జిలుగా వ్యవహరించనున్నారు. తెలుగు టెలివిజన్ చరిత్రలో సీనియర్ హీరోయిన్ జయప్రద మొదటిసారి డ్రామా జూనియర్స్ సీజన్ 6తో బుల్లితెరపై కనిపించి ప్రేక్షకులను అలరించనున్నారు. చార్లీ 777 ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు డ్రామా జూనియర్స్ సీజన్ 6, జూన్ 11న ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు, జీ తెలుగులో

## వచ్చే ఆర్థిక సంవత్సరంలో రూ.800 కోట్లకు పైగా వితరణకు కిరాణా క్యాపిటల్ ప్రణాళిక

**విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్):** కినారా క్యాపిటల్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలోని వేలాది ఎంఎస్ఎంఈలకు మద్దతు ఇచ్చే ప్రణాళికలతో తన పరిధిని మరింతగా పెంచుతున్నట్లు కినారా క్యాపిటల్ ప్రకటించింది. 2024 ఆర్థిక సంవత్సరంలో తనఖా లేని రీతిలో 800 కోట్ల రూపాయలకు పైగా వ్యాపార రుణాలు అందించాలని ప్రణాళిక చేసింది. 2016లో ఫిన్‌టెక్ ఈ ప్రాంతంలో తన కార్యకలాపాలను ప్రారంభించినప్పటి నుండి, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని పట్టణ, సెమీ అర్బన్ ప్రాంతాలలో ఎక్కువగా సూక్ష్మ, చిన్న పరిశ్రమలకు కంపెనీ 20 వేలకు పైగా వ్యాపార రుణాలను అందించింది. కినారా క్యాపిటల్ ఈ ప్రాంతాల నుండి ఎఫ్ వై 22 నుండి ఎఫ్ వై 23 వరకు 190 శాతం ఏయుఎం వృద్ధిని నమోదు చేసిందని కినారా క్యాపిటల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ తిరునావుక్కరసు ఆర్ పేర్కొన్నారు.

## ఇంటింటికీ పైపులైన్ సరే...నీరేదీ...?

**విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్:** విస్సన్నపేటలో ప్రభుత్వం జలజీవన్ మిషన్ ద్వారా ఏర్పాటు చేసిన ఇంటింటికీ తాగునీటి పథకం రూపుమారి ఇంటింటికీ నీరు రాని పైపులైన్ పథకంగా మారుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామంలోని పలు ప్రాంతాల్లో పథకంలో భాగంగా పైపులైన్ల ఏర్పాటు పూర్తి చేసినప్పటికీ, పలుచోట్ల ఈ పైపుల నుంచి నీరు రాకపోవటంతో తాగునీటి ఎద్దడి సమస్యలు తలెత్తుతున్నాయి. దీనిపై పలు ప్రాంతాల ప్రజలు నీటి కోసం అధికారులు, ప్రజాప్రతినిధులను వేడుకొంటుండగా, ఇంటిలోకి పైపులైన్లు ఏర్పాటు చేసినా, నీటి కొరత సమస్య ఎలా వస్తుందనే విషయం అర్థం కాని దుస్థితి నెలకొంది. పంచాయతీ సిబ్బంది అందరికీ నీరందుతోందని అధికారులు, ప్రజాప్రతినిధులను తప్పుదోవ పట్టించటమే ఈ దుస్థితికి కారణంగా ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విస్సన్నపేట ప్రధాన సెంటర్ అయిన గాంధీబొమ్మ సెంటర్ సమీపంలోని చింతకుంట ప్రాంతంలో గత నెలరోజులుగా అరకొరగా నీరందుతోందని, కొద్దిరోజులుగా ఈ ప్రాంతంలోని పలువురికి కనీసం చుక్కనీరు రాని దుస్థితి తలెత్తుతోందని ఆ ప్రాంతవాసులు వాపోతున్నారు. ఈ విషయమై పంచాయతీ సర్పంచి సాధుపాటి నాగమల్లేశ్వరిని విచారించగా, వెంటనే చింతకుంట ప్రాంతంలో పర్యటించి, అక్కడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## వృద్ధాశ్రయంలో అన్నదానం

**విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్):** స్థానిక మాతృ దేవో భవ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు మంగళవారం నిర్వహించారు. దాత పేరురి వెంకటేశ్వర రావు శ్రీదేవి దంపతులు కుమార్తె అలేఖ్య జన్మ దిన సందర్భముగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.తొలుత .ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు పి దుర్గా, జ్ఞానేంద్ర,ప్రమీల, సూర్య కుమారి తదితరులు పాల్గొన్నారు.

## వేసవి విజ్ఞాన శిబిరం

**విశాలాంధ్ర- కంచికచర్ల:** ఆంధ్రప్రదేశ్ స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ అర్హరైజ్డ్ సేఫ్టీ ట్రైనర్ జి.నారాయణ సమ్మర్ క్యాంప్ విద్యార్థులకు అగ్నిప్రమాదం లు జరిగినప్పుడు తనకు తాను రక్షించు కోవడం,ఆస్తులు రక్షించుకోవడం, ఇతరలను రక్షించుకోవడం ఎలా అనేది. నారాయణ ప్రాక్టీకల్ గా అగ్ని నిరోధక సాధనలతో ను చూపించి, థియరిటికల్ గాను చెప్పి విద్యార్థు లు చేత మంటలు స్వయంగా ఆర్పించారు,విద్యార్థులు కి నిత్య జీవితంలో ఎప్పుడైనా ,ఎక్కడైనా ఉపయోగపడుతుంది అని తెలియ జేసారు,ఈ ప్రాక్టీకల్ లో విద్యార్థులు పాల్గొని ఉత్సహంగా నేర్చుకున్నారు. డాన్స్ మాస్టర్ నెమలి నవీన్ నానీ,వైదేశి ఏసుదాసు ఇరువురు కలిసి విద్యార్థులకు డాన్స్ నేర్పించారు.ఎం.కనకారావు క్రాఫ్ట్ వర్క్ విద్యార్థులకు నేర్పించారు. కవి,డ్రాయింగ్ మాస్టర్ నీలం సర్వేశ్వర రావు విద్యార్థులకు కుక్క చిత్ర పటాన్ని గీసి విద్యార్థుల చే గీయించారు. మాస్టర్ ఇస్మాయిల్ జనరల్ నాలెడ్జ్ లో భాగంగా ఈరోజు 1674 జూన్ 6 న మరాఠీ సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ కి పట్టాభి షేకం జరిగిన రోజు అని విద్యార్థులకు తెలియజేసారు. అనంతరం విద్యార్థులు పుస్తక పఠనం చేశారు, పొడుపు కథలు, సామెతలు, పాటలు పాడినారు. విద్యార్థులు విద్యార్థులు చెస్, షటిల్,టెన్నికాయిట్,స్కిప్పింగ్ ఆడినారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి అల్లూరు రామచంద్రుడు, బి.డి.సి.నిర్వహకు డు ఏ. పెరయ్య పర్యవేక్షించినారు.

## భానుడి భగభగకి.... జనం విల విల

**విశాలాంధ్ర -పమిడిముక్కల :** భానుడి ప్రతాపానికి జనం విల విల లాడి పోతున్నారు.సోమవారం రాత్రి పడిన వర్షానికి మంగళవారం ఉదయం నుంచే ఎండ తీక్షణంగా వుండటంతో జనం ఆపసోపాలు పడుతున్నారు.కాగా మచిలీపట్నం-విజయవాడ జాతీయ రహదారిపై ఉదయం 11గంటల సమయం లో జన సంచారం లేకుండా పోయింది.రహదారి కి ఇరువైపుల షోడా షాపులు కి మంచి గిరాకీ పెరిగింది అలాగే తాటిముంజలు రహదారి ప్రక్కనే యాభై ముంజలు నలభై రూపాయలు అమ్ముతున్నారు.వడ గాలులకు ప్రయాణికులు వడ దెబ్బ తగులుతుందని ప్రయాణాలు వాయిదా వేసుకుంటున్నారు.ఆర్టీసి బస్ లలో ప్రయాణికులు సంఖ్య అంతంత మాత్రంగానే ఉంటుంన్నాయని ఆర్టీసీ సిబ్బంది అంటున్నారు.వడగాల్పు సాయంత్రం ఏడు గంటల వరకు తగ్గక పోవడంతో వృద్దులు అనారోగ్యంతో వున్నవారు ఇంట్లో నుంచి బయటకు రాలేక పోతున్నామని వాపోతున్నారు.

## విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవటం అభినందనీయం నర్రా సీతారామయ్య

**విశాలాంధ్ర-గన్నవరం :** వేసవి సెలవులను విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవడం అభినందనీయమని గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ నర్రాసీతారామయ్య అన్నారు మంగళవారం గన్నవరం గ్రేడ్ వన్ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరము భాగంగా విద్యార్థులు ఆటలతో పాటలతో సందడి చేశారు ఈ సందర్భంగా నర్రా సీతారామయ్య మాట్లాడుతూ గ్రంథాలయాలు కు తల్లిదండ్రులు వేసవి కాలం సెలవుల్లో పిల్లలను గ్రంథాలయాలు కు పంపించాలని సూచించారు. విద్యార్థులు వరుసగా ఐదు రోజులు గ్రంథాలయాలకు వస్తే చివరి రోజు ఆటలు పోటీలు పెట్టి వారికి తగిన బహుమతి అందిస్తామని తెలిపారు.

## ఎస్సీ కాలనీకి మేరకు తోలండి

**విశాలాంధ్ర-పమిడిముక్కల:** పెనుమత్స గ్రామం లోని ఎస్.సి.కాలనీ కి వర్షాకాలం రాక మునుపే మెరక చెయ్యాలని కాలనీ ప్రజలు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ కి విన్నవించారు. మంగళవారం పెనుమత్స గ్రామం లో గడప గడపకు కార్యక్రమంలో మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసమే మన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని మహిళలకు ఋణ మాఫీ జగనన్న గృహాలు వంటి కార్యక్రమాలు ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా మన జగన్న చేస్తున్నారని తెలిపారు.విద్యార్దులకు అమ్మ ఒడి జగనన్న విద్యా కిట్ వసతి దీవిన వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు.తొలుత సర్పంచ్ దండమూడి అచ్చమాంబ ఎమ్మెల్యే కైలే కి పుష్ప గుచ్ఛంతో స్వాగతం పలుకి శాలువా తో సత్కరించారు.అనంతరం గ్రామసమస్యలను తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వడగాల్పులలో అంగన్వాడి పాఠశాలలు

### ఎండగాలులకు తల్లడిల్లుతున్న చిన్నారులు

**విశాలాంధ్ర-కూచిపూడి :** ఒకపక్క 40 నుంచి 45 డిగ్రీల లోపు ఉష్ణోగ్రతలు కొనసాగుతున్న ఈతరుణంలో కూడా అంగన్వాడి పాఠశాలలు రెండు పూటలా నిర్వహించడం పట్ల అటు పిల్లల తల్లిదండ్రులు ఇటు గ్రామస్తులే కాకుండా పలువురు అంగన్వాడీ సిబ్బంది సైతం తీవ్ర నిరసనలు వ్యక్తం చేస్తున్న పరిస్థితులు సంభవించాయి. ఈఏడాది మే 31 వ తారీకు వరకు ఒంటిపూట బదులుగా కొనసాగిన అంగన్వాడి కేంద్రాలు జూన్ ఒకటో తారీకు నుంచి రెండు పూటల నిర్వహిస్తున్నారు. పిల్లలు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం నాలుగు గంటల వరకు కేంద్రాలలోనే ఉండాల్సిన పరిస్థితుల నేపథ్యంలో వేడిగాలులతో అభం శుభం తెలియని పిల్లలు సతమతమవుతున్నారంటూ తల్లిదండ్రులు గగ్గోలు పెడుతున్నారు. రోహిణి కార్తీ ఎండలు, వేడిగాలలు విస్తృతంగా కొనసాగుతున్న ఈ సమయంలో పిల్లలకు ఏమైనా జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారు?! అంటూ పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిలో భాగంగానే మంగళవారం ఉదయం 8 గంటల నుంచి 33డిగ్రీల వేడితో ప్రారంభమైన ఉష్ణోగ్రతలు అంచలంచెలుగా పెరిగి మధ్యాహ్నంఒంటి గంటకు 41 డిగ్రీల ఉష్ణోగ్రతకు చేరింది. సాయంత్రం నాలుగు గంటలకు ఏమైనా పెరిగి 43 డిగ్రీలదాకా పెరిగింది. ఈ విధమైన ఎండలలో పెద్దవాళ్ళే తిరగలేని పరిస్థితిలో ఉంటే చిన్నపిల్లల పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు. ఈ విధంగా విపరీతంగా వేస్తున్న ఎండలను అధికారులు పరిగణలోనికి తీసుకోకుండా అనాలోచితచర్యగా ఏవోకుంటి సాకులతో రెండుపూటల పాఠశాలలు నిర్వహించటంపై విమర్శల వర్షం కురుస్తోంది. . ఇప్పటికైనా అధికారులు వాతావరణ పరిస్థితులను పరిగణలోనికి తీసుకొని చల్లబడేంత వరకు సెలవులు ఇచ్చి టి హెచ్ ఆర్ పిల్లలకు పంపించాలని అలాకానిపక్షంలో కనీసం ఒంటిపూటబదులైనా కొనసాగించాలని పరిశీలకులు సూచిస్తున్నారు. కాగా మొవ్వ మండలంలోని 21 గ్రామాలలో 67 దాకా అంగన్వాడి పాఠశాలలు కొనసాగుతున్నాయి. వీటిల్లో మూడు నుంచి నాలుగు వందల మంది వరకు ప్రీస్కూల్ పిల్లలున్నట్లు సమాచారం.

## 'ఇంటింటికి కుళాయి' పూర్తి చేయాలి

### జల జీవన్ మిషన్ కార్యదర్శి విని మహజన్

**విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) :** జలజీవన్ మిషన్‌లో భాగంగా ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు అందించేందుకు నిర్దేశించిన ఇంటింటికి కుళాయి పథకాన్ని గడువులోగా పూర్తి చేయాలని జలశక్తి మంత్రిత్వ శాఖలో భాగమైన జల జీవన్ మిషన్ కార్యదర్శి విని మహజన్ అన్నారు. మైలవరం మండలం పొందుగుల గ్రామంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త నిధులతో చేపడుతున్న జల జీవన్ మిషన్ ద్వారా జరుగుతున్న, పూర్తయిన పనులను మంగళవారం జలజీవన్ మిషన్ కార్యదర్శి విని మహజన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనిషి మనుగడకు ఎంతో కీలకమైన సురక్షిత మంచినీరు అందరికి అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం 2024 సంవత్సరాంతానికి దేశంలోని అన్ని గ్రామాల్లో ప్రతి ఇంటికి సురక్షితమైన ఒక మంచి నీటి కుళాయి ఉండాలనేది ఈ పథకం లక్ష్యమన్నారు. ముఖ్యంగా ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ అంశాల్లో జిల్లాలో పనులు సంతృప్తి కరంగా ఉన్నాయని కితాబిచ్చారు. ప్రతి కుటుంబానికి రోజుకు 55 లీటర్ల సురక్షిత త్రాగు నీరు అందించడం జల జీవన్ మిషన్ లక్ష్యమన్నారు. ప్రతి గ్రామంలోను సామాజిక భవనాలకు, పాఠశాలలు, అంగన్‌వాడీ నిర్మాణ భవనాలకు, పంచాయతీ, ఆరోగ్య కేంద్రం భవనాలకు మొదటి ప్రధాన్యత ఉండాలన్నారు. వీటిపై పర్యవేక్షణ కోసం థర్డ్ పార్టీ కూడా జలజీవన్ మిషన్‌లో భాగంగా ఉంటుందన్నారు. గ్రామీణ నీటి సరఫరా పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం, గ్రామంలో నీటి సరఫరా చేసే సమయాలను కూడా గ్రామ ప్రజలకు తెలియజేయాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ పని తీరును సమీక్షిస్తూ ఘన వ్యర్థాల నిర్వహణ మాత్రమే కాకుండా ద్రవ వ్యర్థాల నిర్వహణపై కూడా దృష్టి పెట్టటంతో పాటు సురక్షిత త్రాగునీటి వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామీణ త్రాగునీరు, పారిశుధ్య కమిటీ సభ్యులతో ముఖాముఖి నిర్వహించి పథకం అమలు తీరుతెన్నులను తెలుసుకుని, లోపాలున్న ఎడల వాటిని సభ్యులు చర్చల ద్వారా సరిచేసుకోవాలని సూచించారు. తొలుత 55 లక్షల జల జీవన్ మిషన్ నిధులతో నిర్మించిన సురక్షిత మంచి నీటి ట్యాంట్‌ను ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే 16 మండలాల్లో 2 లక్షల 67 వేల 792 గృహాలు ఉండగా 1,55,007 గృహాలకు ఇప్పటికే కుళాయి కనెక్షన్ ఇచ్చామన్నారు. మరోక 58,879 గృహాలకు కుళాయి అందించే పనులు జరుగుతున్నాయని, త్వరలో 53,907 గృహాలకు మంచి నీరు అందించేందుకు పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. జల జీవన్ మిషన్ ద్వారా జిల్లాలో సురక్షిత త్రాగు నీటి కోసం ఖర్చు చేస్తున్న నిధులను గణాంకాలతో వివరించారు. ఈ కార్యక్రమంలో జేసీ డాక్టర్ పీ.సంపత్ కుమార్, సబ్‌కలెక్టర్ అదితి సింగ్, పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ చీఫ్ సెంక్రటరీ బీ.రాజశేఖర్, ఆర్‌డబ్ల్యుఎస్ ఛీఫ్ ఇంజనీర్ టీ.గాయత్రిదేవి, గ్రామ సర్పంచ్ జీ.కోటమ్మ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఇ డీ.వెంకటరమణ పాల్గొన్నారు.

## జూపూడి గ్రామంలో కేంద్ర జలశక్తి మిషన్ కమిటీ పర్యటన

**విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం :** మండలంలోని జూపూడి గ్రామంలో కేంద్ర జలశక్తి మిషన్ కార్యదర్శి విని మహాజన్ ఆధ్వర్యంలో పర్యటించారు. గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ పనితీరును, సాలీడు వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్లను పరిశీలించారు. అన్ని శాఖల అధికారుల నుండి వివరాలను అడిగి తెలుసుకునీ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జూపూడి సచివాలయ ప్రాంగణంలో ఒక మొక్కను నాటి పరిరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు, సబ్ కలెక్టర్ సింగ్, ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న, వైస్ చైర్ పర్సన్ గరికపాటి శ్రీదేవి, ఎంపీడీవో రామకృష్ణ నాయక్, గ్రామ సర్పంచి దేవ మాత, వివిధ శాఖల అధికారులు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నాడు నేడు పనులపై ఎంపీడీఓ సమీక్ష

**విశాలాంధ్ర-గంపలగూడెం :** స్త్రీ శిశు సంక్షేమ శాఖలో మండలంలోని ఎనిమిది అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి నాడు నేడు పథకంలో నిధులు మంజూరైనట్లు ఎంపీడీవో ఎర్రమల. పిచ్చిరెడ్డి మంగళవారం తెలియజేశారు. అంగన్వాడి కేంద్రాల్లో అదనపు గదులు నిర్మాణం, వంట గదుల అభివృద్ధి పురోగతిపై సమీక్షించారు. నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ సహాయకులు, అంగన్వాడి కార్యకర్తలను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎరమలు. పిచ్చిరెడ్డి, సిడిపిఓ ఝాన్సీ, సూపర్వైజర్ ముని లక్ష్మి, ఇంజనీరింగ్ సహాయకులు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.